జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 11 జనవరి 2026 పేజీలు : 14



2 లో..

శ్రీ నవభారత్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



## అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

వార్త 2లో

## మహాశివరాత్రి నాటికి.. ఇంటికో
# 'హెల్మెట్ల అందిస్తాం..!

' హెల్మెట్ 'ప్రాణాలకు రక్షణ కవచం
-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
పక్కాగా నో హెల్మెట్-
నో పెట్రోల్ అమలు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్
ఉచితంగా హెల్మెట్ల
పంపిణీ,అవగాహన ర్యాలీ



2 లో..

వాహనదారులకు రక్షణ కవచంగా హెల్మెట్లు ఉంటాయని , మహాశివరాత్రి నాటికి ప్రతి ఇంటికి ఉచితంగా హెల్మెట్ అందిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నో హెల్మెట్ - నో పెట్రోల్ కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పి శరత్ చంద్ర పవార్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## ఆడబిడ్డల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం . ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**నడిగూడెం, జనవరి 10, ప్రజా జ్యోతి:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడిగూడెం మండలానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, సర్పంచులు భూత్కూరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్, దాట్ల నాగేశ్వరరావు,అట్టూరి పుష్ప,చిర్రా రమ్య,దొడ్డి నరసింహారావు,విమలపంగు సరోజినీ, పాటిబండ్ల రుక్మిణి, కేశగాని సరిత,ఉప సర్పంచ్ నలమాద వీరబాబు ఆర్ ఐ లు గోపాలరావు, మల్సూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దేవభత్తిని రమేష్ ప్రసాద్,పాతకొట్ల నాగేశ్వరరావు,వెంకటరెడ్డి అధికారులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన సర్పంచుల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి

**చౌటుప్పల్, జనవరి 10 ( ప్రజాజ్యోతి ):**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు ముందస్తుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, వరకంతం రవీందర్ రెడ్డి, ముత్యాల నర్సిరెడ్డి పాల్గొన్నారు.



## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవాలి ఏవో శ్రీనివాస్



**మఠంపల్లి జనవరి 10 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో వివరాలు నమోదు చేసుకోవాలని మఠంపల్లి మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్ సూచించారు. శనివారం పెదవీడు క్లస్టర్ పరిధిలో ఏఈఓ త్రివేణి రైతుల వివరాలను పోర్టల్లో నమోదు చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ దీనితోనే అనుసంధానం అవుతాయని, పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# శ్రీ నవభారత్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ముఖ్య అతిధిగా పాల్గొన్న

చైర్మన్ సుకుమార్ రెడ్డి

కరెస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి

భువనగిరి,జనవరి 10

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ ఢ పీజీ కళాశాలలో నిర్వహించి నటువంటి సంక్రాంతి సంబురాలలో విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సాహ భరితంగా పాల్గొనడం జరిగింది.విద్యార్థినులు అందరూ చాలా అద్భుతంగా రంగు,రంగుల రంగవల్లులను అలంకరించడం జరిగింది.మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పండగ గొప్ప తనాన్ని తెలియజేసేల





వివిధ రకాల ముగ్గులను వేయడం జరిగింది.అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా కళాశాలలో జరిపినటువంటి భోగి మంటల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.చివరగా ఈ కార్యక్రమానికి ప్రత్యేకమైన ఆకర్షణగా సాంప్రదాయ నృత్య రీతులను అనుకరిస్తూ తమ ఆట పాటలతో,పతశీగులను ఎగురవేసి పరవశించడం జరిగింది.ఈ పోటీలలో విజేతలకు,మొదటి బహుమతి,2000,రెండవ బహుమతి,1 500,మూడవ బహుమతి 1000 రూ, మరియు ఈ పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి,500 రూపాయల చొప్పున,35 మందికి నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ ఆధ్వ ర్యంలో



జరిగిన సంక్రాంతి సంబరాలలో ముఖ్య అతిధులు గా కళాశాల చైర్మన్ డా.వి,సుకుమార్ రెడ్డి కరస్పాండెంట్ ఎం సుభాష్ రెడ్డి పాల్గొనడం జరిగింది, అనంతరం విద్యార్థులు గ్రూప్ డాన్స్ లతో పరవశించి పోయారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎల్లేష్ మరియు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి నాటికి.. ఇంటికో 'హెల్మెట్ట అందిస్తాం..!

' హెల్మెట్ 'ప్రాణాలకు రక్షణ కవచం

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

పక్కాగా నో హెల్మెట్- నో పెట్రోల్ అమలు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

ఉచితంగా హెల్మెట్ల పంపిణీ,అవగాహన ర్యాలీ

మిర్యాలగూడ, జనవరి 10,( ప్రజాజ్యోతి ):



వాహనదారులకు రక్షణ కవచంగా హెల్మెట్లు ఉంటాయని , మహాశివరాత్రి నాటికి ప్రతి ఇంటికి ఉచితంగా హెల్మెట్ అందిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నో హెల్మెట్ - నో పెట్రోల్





కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పి శరత్ చంద్ర పవార్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 500 మంది ద్విచక్ర వాహనదారులకు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం 2000 మంది ద్విచక్ర వాహనదారులతో కలిసి ఎమ్మెల్యే, ఎస్పీ, సబ్ కలెక్టర్ లు హెల్మెట్ ధరించి పట్టణంలో ఎన్ఎస్పి క్యాంపు నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఫ్లైఓవర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోని రోడ్డు ప్రమాదాలతో ప్రాణ నష్టం జరగకుండా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించినట్లు హెల్మెట్లు వాడటం వలన ప్రాణాలకు రక్షణ కవచంగా పనిచేస్తాయని అన్నారు. రాబోయే మహాశివరాత్రి నాటికి ఇంటికి ఒక హెల్మెట్ చొప్పున పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గతంలో కూడా మిర్యాలగూడ నియోజకవర్గంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సుమారు 22 వేల ఉచిత హెల్మెట్లను పంపిణీ చేశామన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వాహనదారులు మొబైల్ వాడటం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్లో ప్రయాణించటం లాంటివి చేయకూడదన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలకు వ్యతిరేకంగా చేసే ఇలాంటి పనుల వలన వాహనదారులు వారు నష్టపోవటమే కాక ఎదుటివారి ప్రాణాలకు ఇబ్బందులు కలిగిస్తారని అన్నారు. విలువైన ప్రాణాలను దక్కించుకునేందుకు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. హెల్మెట్ లేని వాహనాలకు పెట్రోల్ పోయటం జరగదన్నారు. దీనిని పెట్రోల్ బంకులవారు కచ్చితంగా అమలు చేయాలన్నారు. హెల్మెట్ లేని ప్రయాణాలపై పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, సిఐలు పి నాగ దుర్గాప్రసాద్, నాగభూషణరావు, జె సోమ నరసయ్య,ఎస్ ఐ లు,పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

బిసి గురుకులంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

గొబ్బెమ్మలు భోగి మంటలు,ముగ్గుల పోటీలతో సంబరాలు

గ్రామీణ వాతావరణాన్ని తలపించిన పాఠశాల ప్రాంగణం

హరిదాసు వేషధారణలతో అలరించిన విద్యార్థులు

ఆచారాలను కాపాడుకోవడం మన బాధ్యత ప్రిన్సిపల్ రవికుమార్

నాగార్జునసాగర్ జనవరి 10 ప్రజాజ్యోతి

మన సంస్కృతి,సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ పేర్కొన్నారు.శనివారం పాఠశాల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ప్రిన్సిపల్ అధ్యక్షతన అత్యంత వైభవంగా నిర్వహించారు పాఠశాల ప్రాంగణం పండుగ శోభతో కళకళలాడింది,ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే ఆటపాటలే కాదు మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం విద్యార్థులు విద్యతోపాటు మన ఆచార వ్యవహారాలను కూడా గౌరవించాలి మన సంస్కృతిలో సంక్రాంతి పండుగకు ఉన్న ప్రాముఖ్యతను,పండుగ వెనుక ఉన్న విశిష్టతను విద్యార్థులకు వివరించారు,ఈ సంక్రాంతి వేడుకల్లో భాగంగా మహిళా ఉపాధ్యాయులు పాఠశాల ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు వేసి,గొబ్బెమ్మలతో అలంకరించి ముస్తాబు చేశారు,అనంతరం సంప్రదాయ రీతిలో భోగి మంటలు వేసి ప్రసాదాలను పంపిణీ చేశారు విద్యార్థులు హరిదాసుల వలె వేషధారణలు ధరించి సంక్రాంతి పాటలతో సందడి చేస్తూ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఏటిపి సంతోష్,ఏటిపి సరితతో పాటు ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య జన్మదిన వేడుకలు



**నార్కట్ పల్లి, జనవరి 10( ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య జన్మదిన వేడుకలు స్థానిక శబరి గార్డెన్లో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకల సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దైద రవీందర్, నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, రేగట్టె రజిత వెంకట గోపాల్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, ఎల్లెందుల కిట్టు, కర్నాటి వెంకన్న గౌడ్, పాశం శ్రీనివాసరెడ్డి, జక్కలి పరమేష్ యాదవ్, షాపల్లి సర్పంచ్ స్వామి, గోలి సాగర్ రెడ్డి, యానాల రామ్ రెడ్డి, చిరుమర్తి ఉపేందర్, చిరుమర్తి ధర్మయ్య, కొంపెల్లి సైదులు, మాదాసు నరసింహ, విజయ్, సత్యనారాయణ, బొంబాయి నరసింహ, కృష్ణయ్య, పాల్గొన్నారు.

# రాయకుంటాపల్లి లో సబ్ సెంటర్ రేషన్ షాప్ ప్రారంభం

గ్రామ ప్రజల కల నెరవేర్చిన ప్రభుత్వ విప్



**ఆలేరు జనవరి 10 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మదిర గ్రామం అయినటువంటి 12వ వార్డు రాయకుంటపల్లిలో గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి రేజర్ షాపు లేకపోవడంతో అలాంటి బాధ చూసి వార్డు సభ్యులు జూకంటి మధు స్థానిక ఎమ్మెల్యే ఐలయ్యకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి రేషన్ షాపు మంజూరు చేయడంతో శనివారం గ్రామ సర్పంచ్ భూమండ జయమ్మ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

హాలియా,జనవరి10(ప్రజా జ్యోతి) మండలంలోని చిన్న అనుముల కు చెందిన సంద్ర గణేష్ ఇటీవల జ్వరంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంచినీరు అనుకొని యాసీడ్ తాగి మృతి చెందాడు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి శనివారం కుటుంబానికి విచ్చేసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించి ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ గొర్ల ఈదయ్య. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నకిలీ పురుగు మందులతో రైతులకు తీవ్ర నష్టం

## మందుల షాపులపై తనిఖీలు ఏవి?

## ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న వ్యవసాయ అధికారి పోస్టు



**తుంగతుర్తి,జనవరి 10, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి వ్యవసాయ శాఖ పరిధిలో గత ఐదు నెలల క్రితం ఇద్దరు మండల వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న మహిళా సహాయ విస్తరణాధికారిణి వేధించిన కేసులో కలెక్టర్ సస్పెండ్ చేసి ఐదు నెలలు కావస్తున్న వారి స్థానంలో వేరొకరిని నియమించక పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.దీంతో పురుగుమందుల షాపుల యజమానులు తనిఖీలు లేకపోవడంతో తమ ఇష్టారాజ్యంగా నకిలీ పురుగుమందులు విక్రయించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వరి పంటకు తెగులు సోకితే వ్యవసాయ కార్యాలయానికి వెళితే అక్కడ వ్యవసాయ శాఖ అధికారి లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో పురుగు షాపుల యజమానులను రైతులు ఆశ్రయిస్తున్నారు.దీంతో సోకిన తెగులుకు వారే మందులు ఇస్తుండడంతో అవి వాడడంతో అవి పనిచేయక పోవడంతో పంట ఎండిపోయి రైతులు రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. తాజాగా మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు మండల పరిధిలోని స్థానిక ఓ పేరు మోసిన ఫెర్టిలైజర్ షాపుకు వెళ్లి తన 10 ఎకరాల వరి పొలంలో కలుపు నివారణకు మందు కొనుగోలు చేయడానికి దుకాణానికి వెళ్లగా అతను కోరిన నామిని గోల్డ్ నోవ్యాక్సిడ్ ,క్లించర్ మందు ఇవ్వగా అది పొలంలో పిచికారి చేయడం జరిగిందన్నారు. పిచికారి చేసిన రెండు రోజుల్లోనే పూర్తిగా పంట ఎండిపోయిందన్నారు. ఇట్టి విషయాన్ని షాపు యజమానికి తెలపగా పంట నష్టపోయిన తర్వాత షాప్ యజమాని కంపెనీ ప్రజలతో కలిసి రైతు ఇంటికి వెళ్లి నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పి ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని కోరారు. అయితే 20 రోజులు గడిచినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో విషయం బట్టబయలైంది. తనిఖీలు జరుగుతున్నప్పటికీ నకిలీ మందులతో రైతులు అపార నష్టం చవిచూస్తున్నారు. తుంగతుర్తి మండలంలో గత సంవత్సరం వెలుగు పల్లి గ్రామంలో రైతులు పంట నష్టం చూసినప్పటికీ, ఎవరికి చెప్పుకోలేక వారికి వారే, నష్టాన్ని చూశారు. ప్రస్తుతం మండల పరిధిలో గ్రామంలో ఓరైతే ఏకంగా 10 ఎకరాలకు పైగా వరి విత్తినారు. నెల రోజులు గడవదా, తుంగతుర్తి పట్టణ కేంద్రంలోని ఓ పెటిలైజర్ షాప్ నుండి, వరి పైరు దిగుబడి, కలుపు నివారణ కోసం మందు తీసుకొని వచ్చి పిచికారి చేయగా, ఏకంగా పైరు మొత్తం ఎర్రగా, నల్లగా మారింది. ఇదేమిటని లబోదిబోమనగా, కంపెనీ డీలర్లే వచ్చి పర్యవేక్షణ చేసినట్లు సమాచారం. జరిగిన సంఘటనపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నకిలీ మందులు అమ్ముతున్న ఫెర్టిలైజర్ షాపుపై శాఖ పరమ చర్యలు తీసుకోవాలని, రైతులు మేధావులు కోరుతున్నారు.

# కళాశాలలో నీళ్ల సమస్య తీర్చిన ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్

**నాంపల్లి, జనవరి,10(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ని కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో ఉన్న నీళ్ల సమస్య ఉందని ఫౌండేషన్ దృష్టికి తీసుకుపోవడంతో నిన్న మాట ఇచ్చిన మేరకు శనివారం బోరు వేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ అడిగిన వెంటనే పేద



విద్యార్థులకు నేను ఉన్నానంటూ హామీ నిలబెట్టుకున్న ఈఎల్వి భాస్కర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, దామెర సర్పంచ్ శోభ సహదేవులు, పానగంటి మహేష్ గౌడ్, తల్లోజు ప్రవీణ్, నలిమెల నరేష్, లింగోటం కళాశాల అధ్యాపకులు, మొగుదాల నరసింహ, షేక్ జానీ పాల్గొన్నారు.

# చిలుకు నిరోషా స్వామికి ఆహ్వానం

## మాదిగ సర్పంచులకు ఉపసర్పంచ్ లకు వార్డు మెంబర్లకు సన్మాన మహోత్సవం

**ఆలేరు జనవరి 10( ప్రజా జ్యోతి)**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన మాదిగ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లకు సన్మాన మహోత్సవ కార్యక్రమం ఉప్పల్ బాగాయుత శిల్పారాధనలో నిర్వహిస్తున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజిపేట గ్రామానికి చెందిన రెండో వార్డు సభ్యులు చిలుకు నీరషా స్వామిని సన్మాన మహోత్సవానికి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బిసిపాక మహేష్ కూరెల్ల రమేష్ ఆహ్వాన పత్రిక శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నిరోషా స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గెలుపొందిన మాదిగ ప్రజాప్రతినిధులకు ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయడం వలన గ్రామాలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధుల పైన పెద్ద బాధ్యత అని ఇలాంటి కార్యక్రమం వల్ల గ్రామాల్లో ప్రజాప్రతినిధులందరూ బాధ్యతగా గ్రామ పాలన గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరపాక నాగరాజు, బొట్ల శ్రీనివాస్, గుర్ర మహేందర్, సంఘీ స్వామి, భైరపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు



# పాలకవీడు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్ పి నర సింహ

## స్టేషన్ వచ్చిన ప్రతి పౌరుడికి సత్వర న్యాయం

**పాలకవీడు, జనవరి 10(ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ సర్కిల్ పరిధిలోని పాలకవీడు మండల పోలీస్ స్టేషన్ ను శనివారం రోజున జిల్లా ఎస్ పి నరసింహం తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 2025 వ సంవత్సరం లో కేసుల వివరాలు, మహిళలు, బాలికలు, ఎస్ సి,, ఎస్ టీ ల పై కేసులు ఎన్ని నమోదు అయ్యాయి, ఏ స్థితిలో ఉన్నాయి అని, 2023,2024 లో కంటే ఎక్కువగా కేసులు ఉన్నాయా, తగ్గాయా శాంతి భద్రతలు ఏ మేరకు నిరోదిం చారు అనే విషయం పై పరిశీలన ఉంటుంది అన్నారు. పాలకవీడు మండలం కొత్తగా ఏర్పడింది ఇక్కడ సిమెంట్ ఫ్యాక్టరీ లు, ఆధ్యాత్మకమైన జాన్ పహాడ్ దర్గా ఉన్నాయి, మూసి పరివాహక ప్రాంతం, ఎస్ టీ జనాభా కూడా అధికంగా ఉన్నది, ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చిన వారు ఇక్కడ ఎలాంటి తప్పుడు పనులు చేయకుండా, దొంగ తనాల కేసులు, రోడ్డు ఆక్సిడెంట్ కేసులు, గంజాయి వాడకం లాంటివి జరగకుండా చుడటం, మండల వ్యాప్తంగా 60సి సి కెమెరాలతో నిరంతరం పోలీస్ నిఘా ఉన్నది. కొత్తగా గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఏ విధమైన అవాంచానీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు జరగటం లో మా పోలస్ పాత్ర ఎంతో అభి నందనీయం, కొత్తగా ఎన్నికైన సర్పంచుల చే ప్రతి గ్రామానికి సి సి కెమెరాలు ఉండే విధంగా సర్పంచ్ ల తో మాట్లాడి చేయడం తో నేరాల నియంత్రణ అదుపులో ఉంటుందని అన్నారు. 2025 ముందు కంటే ఏ మేరకు నేరాల నియంత్రణ లో ప్రగతి జరిగింది. స్టేషన్, సిబ్బంది పనితీరు ని పరిశీలించటం జరుగుతుంది. స్టేషన్ కి వచ్చే ప్రతి పౌరుడికి సత్వరమే, పారదర్శకంగా న్యాయం జరిగేలా గైడ్ లైన్స్ చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో కోదాడ ది ఎస్ పి, హుజుర్నగర్ సి ఐ చరమందరాజు, పాలకవీడు ఎస్ ఐ కోటేష్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# కేంద్ర, రాష్ట్ర పధకాలకు ఫార్మర్ రిజిస్టర్ తప్పనిసరి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

**పాలకవీడు, జనవరి 10(ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పరిధిలోని గుడుగుంట్లపాలెం గ్రామం రైతు వేదిక యందు శనివారం ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చు. పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి. బీమా, సబ్సిడీలు, రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయి. ఒకే ఐ డి తో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుంది స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయి. ఫార్మర్ రిజిస్ట్రీకి అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ లింక్ అయ్యి ఉన్నటువంటి మొబైల్ నెంబరు తప్పనిసరిగా అవసరం. ఫార్మర్ రిజిస్ట్రీ మీ దగ్గరలోని మీసేవ కేంద్రము లేదా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి చే నమోదు చేసుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో బి. కళ్యాణ్ చక్రవర్తి, మండల వ్యవసాయ అధికారి ,వై. శ్రీకాంత్ ,వ్యవసాయ విస్తరణ అధికారి, రైతులు పాల్గొన్నారు.

## చైనా మాంజా వినియోగంపై కఠిన నిషేధం- ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి)**



సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేసే సమయంలో నిషేధించబడిన చైనా మాంజా వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా చైనా మాంజా వాడకం, విక్రయం పూర్తిగా నిషేధించబడినదని స్పష్టం చేశారు. చైనా మాంజా కారణంగా గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, పక్షులు తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదైనట్లు ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పండుగ రోజుల్లో ఎవరైనా నిషేధిత చైనా మాంజాను ఉపయోగించినా, అమ్మినా లేదా ఆ మాంజా వల్ల ప్రమాదాలు సంభవించినా, సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ప్రజలు సంప్రదాయ మాంజానే ఉపయోగించి పతంగులు ఎగురవేసి, సంక్రాంతి పండుగను సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని కె కోరారు.

## రేస్ బాలికల కాలేజీలో సంక్రాంతి సంబరాలు

**కోదాడ టౌన్, జనవరి 10 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణం నయా నగర్ లో రేస్ బాలికల కాలేజీలో సంక్రాంతి సంబరాలు ముందస్తుగా ప్రారంభమైనవి! విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత మాట్లాడుతూ పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు నేటి తరం విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో కళాశాలలో సంక్రాంతి పండుగ వేడుకలు ముందస్తుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పండగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్టు క్రికెట్ కిట్టు పంపిణీ

## బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బీసీ కృష్ణంరాజు




**ఆలేరు జనవరి 10( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు గ్రామంలో గ్రామ యూత్ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బీస కృష్ణంరాజు వాలీబాల్ కిట్టు , క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడాల నర్సమ్మ మల్లయ్య, ఉప సర్పంచ్ కోల కృష్ణ, ఏఏపిసి చైర్మన్ భార్గవి, వార్డు సభ్యులు బండి సాయిలు, స్వామి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి సత్తయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నార్కట్ పల్లి, జనవరి 10( ప్రజా జ్యోతి ):**





మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి, సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్యయాదవ్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను శనివారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్ కే జానీ, వడ్డేపల్లి నాగరాజ్, పుల్లెంల మహేష్ గౌడ్, వెంకట్ గౌడ్, నాంపల్లి శ్రీనివాస్, దుబ్బాక శ్రీధర్, భాజ హేమంత్ బొబ్బలి దేవేందర్, నడింపల్లి మహేష్, బొబ్బలి గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా పాఠశాలలో ముగ్గుల పోటీలు కైట్ ఫెస్టివల్

## డిసిసి మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ

**ఆలేరు జనవరి 10( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏకశిలా హైస్కూల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా అమ్మాయిలకు ముగ్గుల పోటీలు అబ్బాయిలకు కైట్ ఫెస్టివల్ శనివారం పాఠశాల ప్రిన్సిపల్ ఇందిరా నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిసిసి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ హాజరై మాట్లాడుతూ తెలుగు వారు జరుపుకునే సంక్రాత్రి పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ సాయి నికేతన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు..

**నూతనకల్.. జనవరి 10 ప్రజా జ్యోతి :**

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే భారతీయ సంస్కృతి





సాంప్రదాయాలను తెలియజేసే వేషధారణలతో పాటు ఆధ్యాత్మికతను తెలియజేసే విధంగా సృష్టికర్తలైన బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల వేషధారణలు వేసి ప్రదర్శించడంతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలైన యక్షగానము,బుర్రకథ,గొల్ల సుద్దులు,గోదాదేవి కళ్యాణం వంటి నాటక ప్రదర్శనలను ప్రదర్శించి చూపరులను అలరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవభావాలను పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న గౌడ్,మొగుళ్ళ వెంకటనారాయణ, మహమ్మద్ మతిన్,నల్లగొండ వెంకట్, మొగుళ్ళ మధు,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి ,నవ్య, హేమలత,సునీత,యాస్మిన్, ప్రియాంక,పావని, స్వప్న ,శృతి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కమ్మ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ, జనవరి 10,( జనంసాక్షి ):**

మిర్యాలగూడ పట్టణంలో ని వైదేహి వెంచర్ లో శనివారం కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సీనియర్ నాయకుడు వింజం శ్రీధర్ నివాసంలో ఆవిష్కరించారు. కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పినపాక ప్రభాకర్ రావు మాట్లాడుతూ సామాజిక సేవలో పాల్గొంటూ ప్రజల మన్నన పొందాలని అన్నారు. కమ్మ సామాజిక వర్గంలో ఉన్న పేదవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కనకాల శివాజీ, ఉపాధ్యక్షుడు మువ్వ అరుణ్ కుమార్, మిర్యాలగూడ డివిజన్ ఉపాధ్యక్షులు పూనాటి లక్ష్మీనారాయణ, గుండపనేని దుర్గా ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి (బాబి),పరిమి రామావతారం, సాదినేని శ్రీనివాసరావు, హరి, కట్టకళ్యాణ్, ముఖేష్, శంకర్రావు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గొర్రె రాజేష్ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం నూతన సంవత్సర కాలెండర్ ఆవిష్కరణ

**కోదాడ టౌన్, జనవరి 10 (ప్రజా జ్యోతి):**

కోదాడ శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతుల మీదగా ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భముగా పద్మశాలీయులందరూ ఐకమత్యంగా ఉండి సమస్యలను సాదించుకోవాలన్నారు. చేనేత కార్మికుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి గోపాల్, తెలంగాణ రాష్ట్ర అఖిలభారత నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు చిన్నం వీరమల్లు, నియోజకవర్గ పద్మశాలీ అధ్యక్షుడు కొంగర నరసింహారావు, సూర్యాపేట జిల్లా పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు నక్క చంద్రం, కోదాడ పట్టణ పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు పెండిప్రోలు శ్రీనివాస్ , పద్మశాలీ సంఘం మాజీ అధ్యక్షుడు పెంటి రామారావు, కోదాడ పద్మశాలి సంఘం కోశాధికారి చిట్టిప్రోలు గిరిప్రసాద్, కోదాడ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పంతంగి నరేష్ కోదాడ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ దేవరశెట్టి సైదులు, నక్కా గోపి, బుద్ధారపు శేషగిరిరావు మరియు



కోదాడ మహిళ కమిటీ అధ్యక్షురాలు కొంగరి మాధవి కోదాడ ప్రధాన కార్యదర్శి చిట్టిప్రోలు దుర్గ భవాని కోదాడ కోశాధికారి రుద్ర నాగాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమములో పద్మశాలి కుల బంధువులు సురేష్ సంపత్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజాపై ఎస్సై అజ్మీరా రమేష్ ఆకస్మిక తనిఖీలు

**మల్లేపల్లి, జనవరి 10,(ప్రజాజ్యోతి);**

మల్లేపల్లి ప్రాంతంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలుచోట్ల కిరణం షాపులను తనిఖీ చేసి



చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కిరణం షాపు యజమానులతో పాటు వినియోగదారులకు పోలీసులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. చైనా మాంజా వాడకం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని, ముఖ్యంగా పక్షులు, ద్విచక్ర వాహనదారులు,



విద్యుత్ తీగలకు తీవ్ర ప్రమాదం కలుగుతుందని ఎస్సై వివరించారు. గతంలో చోటుచేసుకున్న ప్రమాదాలను ఉదాహరణగా పేర్కొంటూ, చైనా మాంజా కారణంగా ప్రాణ నష్టం సంభవించే అవకాశముందని తెలిపారు. నిషేధిత చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై అజ్మీరా రమేష్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా మాంజాను నిల్వ ఉంచిన షాపులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలితల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసులు సూచించారు. పిల్లలు చైనా మాంజాను ఉపయోగించకుండా చూడాలని, ఇది ఆట కాదని, ప్రాణాంతక ప్రమాదాలకు కారణమవుతుందని వారికి వివరించాలని కోరారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామని పోలీసులు తెలిపారు. చైనా మాంజా వంటి ప్రమాదకర వస్తువుల నుంచి సమాజాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వెంకన్న మృతి పార్టీకి తీరనిలోటు..

**నూతనకల్.. జనవరి 10 ప్రజా జ్యోతి :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్ము వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి లు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కొమ్ము వెంకన్న అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహంపై పార్టీ కండువా కప్పి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్రారెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్,నాయకులు బుచ్చిరెడ్డి,పవన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,జహంగీర్,పాల్వాయి కార్తీక్,ఇమ్మడి విజయ్,పర్శరాములు,నాగయ్య, తాళ్ల సింగారం సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్,భానాల వీరారెడ్డి,పవన్ రెడ్డి,మెట్టు అనంతరెడ్డి,మిర్యాల నరసయ్య, పబ్బతి సుమన్,కృష్ణా,రాజశేఖర్, నాగయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు







**గుండాల, జనవరి 10 (ప్రజా జ్యోతి):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురంలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ముగ్గుల (రంగోలి) పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడంతో పాటు, సంక్రాంతి వంటి పండుగల ప్రాముఖ్యతను కొత్త తరానికి తెలియజేయడమే లక్ష్యంగా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పండుగ వాతావరణం పాఠశాలలో మరింత ఉత్సాహాన్ని నింపింది. ముగ్గుల పోటీలలో విజేతలైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ గారు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే అబ్బాయిలు పతంగులు ఎగరవేయగా, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి బోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలను ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్, వెంకట్రామిరెడ్డి, హేమలత, సుధారాణి, వెంకటేష్, సాయి శశాంక్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

-ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష అవసరం లేదు

-బీసీ ఎస్సీ ఎస్టీ ఓసి విద్యార్థులకు లక్కీ డిప్ విధానం

-ప్రిన్సిపాల్ రెహానా బేగం



హుజూర్ నగర్ జనవరి 10 (ప్రజా జ్యోతి)

హుజూర్ నగర్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో 2026--2027 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్టు పాఠశాల ప్రిన్సిపల్
రెహానా బేగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్ల వివరాలు
5వ తరగతి మైనారిటీ--55,
బిసి-- 10,ఓసి-- 02, ఎస్సీ-- 05, ఎస్టి-- 03,ఇతరులు--05
బ్యాక్ లాగ్ వేకెన్సీస్,6 వ తరగతి
మైనారిటీ--18,బిసి--04, ఎస్సీ-- 02, క్రిస్టియన్ 04,7వ తరగతి
మైనారిటీ--08,బిసి--01, ఎస్సీ-- 01,
8వ తరగతి మైనారిటీ--11,
బిసి--01, ఎస్సీ-- 01,
9వ తరగతి మైనారిటీ--05 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఈ ఎంపిక విధానంలో
ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఎటువంటి ప్రవేశ పరీక్ష అవసరం లేదని తెలిపారు అదే విధంగా. బీసీ, ఓసి,ఎస్ సి,ఎస్ టి,క్రిస్టియన్ విద్యార్థులను లక్కీ డిప్ విధానంలో ఎంపిక చేపడుతున్నట్లు తెలిపారు.

# సిపిఐ క్యాడర్ సమాయత్తం కావాలి

-జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి

**హుజూర్ నగర్ జనవరి 10 (ప్రజా జ్యోతి)**

ఈనెల 18న ఖమ్మం పట్టణంలో సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సిపిఐ క్యాడర్, సానుభూతిపరులు సమాయత్తం కావాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. శనివారం బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ లౌకిక శక్తులను ఏకం చేసేందుకు ఈ బహిరంగ సభ తోడ్పడుతుందన్నారు. రైతులు కార్మికులు పేదల సమస్యల పరిష్కారానికి సిపిఐ నిరంతరం




ఉద్యమిస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నీరుగారిచేలా కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయడానికి తప్పు పట్టారు. అన్ని వర్గాల ప్రజలు భారీగా హాజరై సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకురాళ్లు సుందరి పద్మ,బండి ప్రమీల,లలిత,జ్యోతి, హసీనా, రవళి,ఆస్మా,శైలజ, బేబీ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం అందజేయాలి

**నార్కట్ పల్లి, జనవరి 10 ( ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారులకు, కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పథకంలో ప్రవేశపెట్టిన సీఎం, ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి 250 గజాల ఇంటి స్థలం, అమరవీరులకు 30 వేల పింఛన్ ఇవ్వాలని చెరుకు సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యమకారులకు గుర్తింపు కార్డును అందజేయాలని, బస్సు సౌకర్యం కల్పించి, హెల్త్ కార్డు అందజేసి ఆదుకోవాలని ఆయన దీక్ష శిబిరంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమ కారుడు ఫోరం నార్కట్పల్లి మండల అధ్యక్షులు గడ్డం పశుపతి, కత్తుల దాస్, గండి గుండ్ల వెంకన్న, కొత్తపేట స్వామి, బిక్షం, శ్రీనివాస్, జేఏసీ అధ్యక్షులు అంతటి రవి, పంజాల రాజు, పాల్గొన్నారు.




# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్

**అనంతగిరి జనవరి 10 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అనంతగిరి మండలం ఖానాపురం సర్పంచ్ కంటూ లాజర్,ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్ అన్నారు. శుక్రవారం ఖానాపురంలోని పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం ఏ విధంగా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా వసతులను కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంగనవాడి కేంద్రాన్ని సైతం పరిశీలించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలఅబశ్రీశ్రీను విద్యార్థులు క్రమశిక్షణతో విని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. అనంతరం ఆరో వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ పగిలి వాటర్ రహదారిపైకి రావడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతుండడంతో తక్షణమే స్పందించి మరమ్మతులు చేయించారు. సమస్య ఉందని చెబితే స్పందిస్తున్న సర్పంచ్ ఉప సర్పంచ్ కు గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.



# పోలీసుల సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరిస్తా

నిజాంనగర్ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్.



**దేవరకొండ, జనవరి 10(ప్రజా జ్యోతి )**

డిండి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మరియు ఉపసర్పంచ్ లకు డిఎస్పి శ్రీనివాసరావు మరియు ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడాలని, అభివృద్ధి పనులు చేయాలని, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా సూచనలు చేయడం జరిగింది. తదనంతరం నిజాంనగర్ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ ని డి.ఎస్.పి శ్రీనివాసరావు మరియు ఎస్సై బాలకృష్ణ అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు మరియు ఉపసర్పంచులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆదివాసి చైర్మన్ శంకర్ నాయక్ కు సన్మానం



**హాలియా,జనవరి10(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ శనివారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు విచ్చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి తండాలలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,గడ్డం సాగర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ప్రసాద్,శ్రీను యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయండి

నూతనకల్.. జనవరి 10 ప్రజాజ్యోతి :

ఈనెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఐ బహిరంగ సభను విజయంవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ కోరారు.శనివారం మండల కేంద్రంలో బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఇట్టి బహిరంగ సభకు వామపక్ష నాయకులు కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు, జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు యానాల వెంకటరెడ్డి, నరేష్,వెంకట్,గిరి,పద్మ,చైతన్య తదితరులున్నారు.



# గృహ జ్యోతి ద్వారా నిరుపేదలకు ఊరట

### ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ధ్యేయం

### గతంలో పాలించిన వారు హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం.

### సమ్మక్క సారక్క ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి.

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ రూరల్.జనవరి 10( ప్రజా జ్యోతి )**

ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ



ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల వ్యవధిలోనే ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుకుంటోందని తెలిపారు.శనివారం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవాలు సమ్మక్క-సారక్క జాతరలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనం ఎత్తి మొక్కు చెల్లించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతాంగానికి సమృద్ధి వర్షాలతో పంటలు పండాలని కోరుకున్నారు.

### సేవా భావానికి ప్రతీకగా అన్నదానం

సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా



నిలుస్తోందని, గిరిజనుల ఆరాధ్య దైవాల పట్ల ప్రత్యేక గౌరవం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూజారి గౌని సైదమ్మ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి గాజులు, ప్రసాదాలు అందజేశారు.

### 52.83 లక్షల కుటుంబాలకు...

కాంగ్రెస్ హామీ గృహ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, లబ్ధిదారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాసిన లేఖను అందజేశారు. గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం వల్ల నిరుపేద కుటుంబాలకు భారీ ఊరట లభించిందని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 52.83 లక్షల కుటుంబాలకు సంబంధించిన రూ.3,593 కోట్ల విద్యుత్ బిల్లులను ప్రభుత్వం నేరుగా చెల్లించడం కాంగ్రెస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణకు, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో పాలించిన వారు హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేసి చూపుతోందని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలే సమాధానంకాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార విమర్శలు చేస్తున్నాయని, కానీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న ప్రజలే వాటికి సరైన సమాధానం ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో ఆదా అయిన డబ్బును ప్రజలు ఆరోగ్యం, పిల్లల చదువు, కుటుంబ అవసరాలకువినియోగించుకుంటుండటం ప్రభుత్వ విజయానికి నిదర్శనమని అన్నారు.ప్రజల పక్షానే కాంగ్రెస్ ప్రభుత్వంప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ఒక్కో హామీని దశలవారీగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు. కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లిక్కి వెంకటయ్య--గుర్వమ్మ, విద్యుత్ శాఖ అధికారులు డీఈఈ కృష్ణయ్య, ఏడీఈ వెంకన్న, ఏఈ సైదా, మండల నాయకులు వరప్రసాద్ రెడ్డి, సీతారాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జడ వెంకటేష్, మదన్, మాజీ అధ్యక్షుడు వెంకన్న, సులోచనరావు, వార్డు సభ్యులు సంధ్య, వీరయ్య, వినోద్, కిషోర్, ఏ.శ్రీను, సులోచన, పి.వెంకన్న, బి.వేలాద్రి, కె.కొండలు, బి.వెంకన్న, టి.ఏసుకొండలు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదల ఇళ్లపై కేసుల దాడి

## బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొడతాం

## గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులపై ఆందోళన అవసరం లేదు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్,జనవరి 10 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని పెద్ద చెరువు పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న 372 పేద కుటుంబాలపై గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నోటీసులు రావడం వెనుక బీఆర్ఎస్ పార్టీ నాయకుల రాజకీయ కుట్ర దాగి ఉందని కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం అంబటికర్ర శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆమె, ప్రజలను భయపెట్టే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. "నాకు ఓట్లు వేసిన ప్రజల రుణం తీర్చుకునే సమయం ఇది. పేదల ఇళ్లపై కేసులు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బీఆర్ఎస్ నేతల ప్రయత్నాలు విఫలమవుతాయి" అని ఎమ్మెల్యే ఘాటుగా వ్యాఖ్యానించారు. గత రెండు వారాలుగా గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి నోటీసులు రావడం బాధాకరమని, అయితే దీనిపై ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు.పది సంవత్సరాలు అధికారంలో ఉండి చెరువులను, ప్రజల భూములను కాపాడలేని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపక్షంలోకి వెళ్లాక కోర్టుల అడ్డం పెట్టుకుని పేద కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తోందనివిమర్శించారు.భయపెట్టడం, బెదిరించడం బీఆర్ఎస్ రాజకీయ సంస్కృతి. కానీ కోదాడ ప్రజలను ఎవ్వరూ భయపెట్టలేరు" అని ఆమె స్పష్టం చేశారు.బాధిత కుటుంబాల తరఫున గ్రీన్ ట్రిబ్యునల్‌లో కౌంటర్ కేసు వేయడం జరుగుతుందని, ఒక్క కుటుంబానికీ అన్యాయం జరగనివ్వమని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం, తానే స్వయంగా న్యాయ పోరాటంలో ముందుండి నడిపిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు.బీఆర్ఎస్ నేతల మాటలకు ప్రజలు మోసపోవద్దని, పదేళ్ల పాలనలో చేసిన





మోసాలను గుర్తు పెట్టుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడతామని, బీఆర్ఎస్ రాజకీయ కుట్రలను ప్రజలే తిప్పికొడతారని పద్మావతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కేలన్ ప్రసాద్, 25 వార్డు నాయకులు సయ్యద్ బాబా, పెండం వెంకటేశ్వర్లు, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, కందరబోయిన వీరస్వామి, అంబటి కర్ర వెంకటేష్, అంబటికర్ర వెంకన్న, మూడు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఓరుగంటి బ్రహ్మం



**కోదాడ టౌన్, జనవరి 10 (ప్రజా జ్యోతి):**

కోదాడమిల్లర్స్అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి అధ్యక్షతన జరిగిన మిల్లర్ల సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా ఓరుగంటి వెంకట బ్రహ్మం,ప్రధాన కార్యదర్శిగా కొత్త బ్రహ్మయ్య,కోశాధికారిగా నరేంద్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా పశ్యా నవీన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మట్టా కృష్ణారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, గౌరవ సలహాదారులుగా జి సత్యనారాయణ, కే నర్సిరెడ్డి లను మిల్లర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బ్రహ్మం మాట్లాడుతూ తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన మిల్లర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మిల్లర్లు ఎదుర్కొనే ఏ విధమైన సమస్యలకైనా సామరస్య పూర్వక పరిష్కార మార్గాలకు ప్రయత్నిస్తానన్నారు. అధికారులకు, మిల్లర్లకు, హమాలీలకు సమన్వయకర్తగా పనిచేస్తూ వివాదరహితంగా మిల్లర్స్ అసోసియేషన్ బాధ్యతలను నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉషోదయ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**చింతలపాలెం జనవరి 10 (ప్రజా జ్యోతి)**

: చింతలపాలెం మండల కేంద్రంలో ఉషోదయ విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా చక్కని వేషధారణతో కార్యక్రమానికి హాజరై పాఠశాల ఆవరణలో రంగు రంగుల ముగ్గులు వేసి అలరించారు. సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా చిన్నారులు ధరించిన దుస్తులు, వేసిన రంగవల్లులతో వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏడుకొండలు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది ఆధ్యాత్మికత, కుటుంబం, సంస్కృతిని కలిపే గొప్ప పండగన్నారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు, ముగ్గులు, భోగి మంటలు, డూడూ బసవన్నల సందడి, వాటి సంప్రదాయాలతో ఈ పండుగ కళకళలాడుతుందని కొనియాడారు. ఉమ్మడి కుటుంబాల స్ఫూర్తిని, ఆత్మీయతను పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాటలకే పరిమితమైన ప్రతిపక్షాలు

## చేతలతో పాలన చూపుతున్న కాంగ్రెస్

## మహిళా సంక్షేమంతో ప్రజల నమ్మకం గెలుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**కోదాడ టౌన్,జనవరి 10 (ప్రజా జ్యోతి):**

ప్రజలను మోసం చేసిన గత పాలకుల పాలనకు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మధ్య తేడా స్పష్టంగా కనిపిస్తోందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఆమె స్పష్టం చేశారు.శనివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ కింద 397 చెక్కులు ద్వారా రూ.12 కోట్లు 82 లక్షల 20 వేల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసాగా నిలిచే కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాల కింద 207 చెక్కులు ద్వారా రూ.2 కోట్లు 1 లక్ష 23 వేల 316లను అందజేశారు.ఈ సందర్భంగా పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన ప్రతిపక్షాలు మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మరిచిపోయిన చరిత్ర ప్రతిపక్షాలకు ఉందన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు, పేద కుటుంబాల కష్టాలకు అండగా నిలవడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పాలన అంటే ఏమిటో చూపిస్తోందని చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల ఇళ్లకు చేర్చడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతోందన్నారు.రాబోయే ఎన్నికల్లో మాటలతో మభ్యపెట్టే రాజకీయాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, మహిళలు, పేదలు, బలహీన వర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వానికే అండగా నిలుస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజల ముందుకు వెళ్లబోతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈసారైనా..మిర్యాలగూడ ను జిల్లాగా చేయాలి..!

### జిల్లా సాధన స్టీరింగ్ సమితి

**మిర్యాలగూడ, జనవరి 10,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న జిల్లాల పునర్వ్యవస్థీకరణలో మిర్యాలగూడకు ప్రాధాన్యత ఇచ్చి కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ సభ్యులు సామాజికవేత్త డాక్టర్ రాజు,మారంశ్రీనివాస్, మాలోత్ దశరథ్ నాయక్ లు కోరారు.శనివారం మిర్యాలగూడలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గతం లో జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో మిర్యాలగూడ జిల్లా చేయాల్సి ఉన్నప్పటికీ రాజకీయ ప్రాధాన్యం దృష్ట్యా మిర్యాలగూడ జిల్లా రాకుండా అడ్డుకున్నారని తెలిపారు.జిల్లా ఏర్పాటు లో గతంలో జరిగిన తప్పిదాలను సవరించి అన్ని వనరులు,అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరారు.జిల్లా సాధన కోసం గతంలో మిర్యాలగూడ,నాగార్జున సాగర్,హుజూర్ నగర్ నియోజకర్గంలో వివిధ రూపాలలో ఆందోళనలు చేసినట్లు చెప్పారు. ఉద్యమ సమయంలో రాజకీయ పార్టీల నాయకులుమిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం హామి ఇచ్చారని వాటిని నెరవేర్చాలనికోరారు.జిల్లా ఏర్పాటు ఉద్యమానికి పూర్తిమద్దతు,సంఘీభావం తెలుపుతున్నట్లు సీపీఐ సూర్యాపేట కార్యవర్గ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళి పాల ధనుంజయ నాయుడు



తెలిపారు.జిల్లా సాధన కోసం జరిగే ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామనిచెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు , రాపోలు పరమేష్ ,ఖాజా హామీదొద్దిన్,అస్లాం,రంగా శ్రీనివాస్,యాదగిరి, మట్టయ్య,నానిక్యనాయక్, మక్లా నాయక్, జయరాజు, తిరుపతయ్య,పరికే భరత్,కామరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు విలువ ఇదేనా..? ప్రజల్లో ఆవేదన

### అభ్యర్థుల చేతిలో మోసపోయిన ఓటర్లు

### ఓటు అమ్మారు.. చేతికి నకిలీ వెండి

### కొండమల్లేపల్లిలో ఎన్నికల మోసం బట్టబయలు

**కొండ మల్లేపల్లి, జనవరి 10,(ప్రజాజ్యోతి):**

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు ఇచ్చిన బహుమతులు ఇప్పుడు సంచలనంగా మారాయి. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ఓటర్లకు వెండి ఆభరణాలను పంపిణీ చేశారు.ఎన్నికలు పూర్తైన అనంతరం ఓ మహిళ తాను పొందిన వెండిని చైన్ చేయించుకునేందుకు స్థానిక ఆభరణాల షాపుకు వెళ్లింది. అక్కడ పరీక్షించగా అది అసలు వెండి కాదని, పూర్తిగా నకిలీ లోహమని తేలడంతో ఆమె ఒక్కసారిగా షాక్‌కు గురైంది. విషయం బయటకు రావడంతో పట్టణంలో కలకలం రేగింది.ఈ ఘటన వెలుగులోకి రావడంతో పలువురు ఓటర్లు తమ వద్ద ఉన్న వెండిపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో డబ్బు తీసుకోవాలా



వెండి తీసుకోవాలా అని అభ్యర్థులే ఎంపిక ఇచ్చారని, వెండి అయితే అవసరానికి ఉపయోగపడుతుందని భావించి తీసుకున్నామని వారు చెబుతున్నారు. కానీ చివరకు నకిలీ వస్తువులు చేతికి రావడంతో మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకూ బుద్ధి రావాలంటున్న మేధావులు డబ్బు, బహుమతులు తీసుకుని ఓటు వేయడం వల్ల చివరకు నష్టపోయేది ప్రజలేనని మేధావులు హెచ్చరిస్తున్నారు. ఓటు అనేది మన హక్కు, మన భవిష్యత్తు అని గుర్తించి, ఇలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయాలని ప్రజలకు సూచిస్తున్నారు.ఈసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ ఘటనపై ఎన్నికల కమిషన్ స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఇలాంటి ప్రలోభాల రాజకీయాలకు చెక్ పెట్టాలని కోరుతున్నారు.



# క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి: సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి.



**నడిగూడెం ,జనవరి 10, ప్రజా జ్యోతి:**

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు అన్నారు.శనివారం నడిగూడెం మండల కేంద్రంలో కీర్తిశేషులు ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రత్నవరం సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, తెల్లబెల్లి ఉప సర్పంచ్ నలమాద వీరబాబు,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్,గ్రామ శాఖ అధ్యక్షుడు బోళ్ల నర్సిరెడ్డి వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,కాసాని మాదవి గోపినాథ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు విజయరామారావు,చిలికేశ్వరపు అన్నపూర్ణ,పల్లపు శ్రీను,పాతకోట్ల శ్రీను,శ్రీరాముల శ్రీను,మౌలాన,పాతకోట్ల నాగరాజు,దున్నా రవి,కాసాని ఎల్లయ్య,దున్నా గురుమూర్తి,అక్రమ్, రహీమ్,ఎలుగూరి వెంకన్న, నిర్వాహకులు మామిడి రామకృష్ణ,బెల్లంకొండ వేణు,ఎలుగూరి గోపి క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం ఆధ్వర్యంలో కోడి పిల్లలు పంపిణీ

### వార్డ్ మెంబర్లు ఆనగంటికృష్ణ గోసు కొండ మల్లేష్

**మునుగోడు, జనవరి,10, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం కేంద్రంలోని పలివెల గ్రామంలో కోడి పిల్లల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వార్డ్ మెంబర్లు ఆనగంటి కృష్ణ గోసు కొండ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు మంచిగా వినియోగించుకోవాలని చెప్పినారు మహిళలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిసి శంకర్ వివో ఏ గోసుకొండ సంతోష గుర్రం భాగ్యలక్ష్మి వివో అధ్యక్షురాలు వరికుప్పల పావని చొల్లేటి సుజనా గోసుకొండ లింగమ్మ .ముత్తమ్మ గోసుకొండ మారమ్మ లక్ష్మి ఆనగంటి పద్మ నరసింహ గోసుకొండ మారమ్మ వరికుప్పల పద్మ గోసుకొండ కృష్ణయ్య పాల్గొన్నారు



# గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్

**చౌటుప్పల్, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

దేవలమ్మ నాగారం గ్రామ సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ ఎంట్రన్స్ లో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు విస్తారంగా పెరగడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన సర్పంచ్, ఉప సర్పంచ్ అనుఫ్ రెడ్డితో కలిసి చర్యలు చేపట్టారు. జేసీబీ సహాయంతో రోడ్లకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించే పనులను ప్రారంభించారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం పట్ల గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.



# పీఎం కిసాన్ పథకంలో ప్రతి రైతు నమోదు చేసుకోవాలి - ఏవో సైదా నాయక్

రైతు నమోదుపై రైతులకు అవగాహనా



మిర్యాలగూడ,జనవరి 10,( ప్రజాజ్యోతి ):

ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకంలో ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల ఏవో ధీరావత్ సైదా నాయక్ కోరారు. మిర్యాలగూడమండలంలోని వెంకటాద్రిపాలెం, తుంగపాడు, శ్రీనివాస్ నగర్, మిర్యాలగూడ రైతు వేదికలలో శనివారం రైతులకు నమోదు విధానం పై అవగాహన సదస్సులునిర్వహించారు. ఈ సందర్భంగా సైదా నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరూతప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు)చేసుకోవాలనిసూచించారు. ప్రభుత్వం నుండి రైతులకు అందించే అన్ని పథకాలు ఇకపై ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఆధారంగా అమలు చేయబడతాయని, అందువల్ల రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా లబ్ధి పొందాలంటే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఏఇఓ షఫీ, సంబంధిత సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన పాదయాత్ర

కోదాడ టౌన్,జనవరి 10 ( ప్రజా జ్యోతి):

కోదాడ రామాలయం నుండి బండపాలెం శ్రీ దేవల్ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయందాకా రామిశెట్టి కృష్ణవేణి ఆధ్వర్యంలో భక్తులు సాగించిన పాదయాత్ర కనుల విందుగాను,వైభవంగా ను జరిగింది,ఆనంద పారవశ్యం తో భక్తిపూర్వకంగా సాగిన ఈ పాదయాత్రలోదాదాపు 300మంది భక్తులు పాల్గొన్నారు.వేంకటేశ్వరస్వామికి, అమ్మవారికి విశేషపూజలు, విశేష భజనలు జరిగాయి.దైవదర్శనానంతరము



పులిహోర, దద్యోజనం, చక్కెర పొంగలి వంటి ప్రసాదాలు భక్తుల నాకట్టుకున్నాయి. మజ్జిగ ప్యాకెట్లతో చాలా ఔత్సాహికంగా సాగింది.ఈ కార్యక్రమంలో,ఆలయచైర్మన్ ముడుంబై వేణుగోపాలాచార్యులు, మాజీచైర్మన్ ముడుంబై వరదరాజస్వామి, స్థానాచార్యులు ముడంబైలక్ష్మణాచార్యులు, అర్చకులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, ముడుంబై జగన్, డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల జగన్నాథచార్యులు, రన్ సీ రంగాచార్యులు, నూనె సులోచణ, మంగమని, కనగాల రాధాకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శనివారం నాడు తేజ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ ఫెస్ట్

కోదాడ టౌన్,జనవరి 10 (ప్రజా జ్యోతి):

తేజ కళాశాల ఆధ్వర్యంలో తేజ ఫార్మసి పేస్ట్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ ఫార్మా రంగంలో భారతదేశం చాలా అభివృద్ధి చెందిందని,ఫార్మసీ విద్యార్థులు తమ సబ్జెక్ట్ లలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తేజ ఫార్మసీ కళాశాలలో చదివిన ఎందరో విద్యార్థిని విద్యార్థులు ఫార్మా కంపెనీలలో మంచి స్థాయిలో ఉన్నారని, ప్రస్తుత విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. చదువు తో పాటు విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, 35 సంవత్సరాలు పైగా ప్రైవేట్ విద్యా సంస్థలు స్థాపించి, ఎందరో విద్యార్థులకు తక్కువ ఫీజులతో, సేవా దృక్పథంతో నాణ్యమైన విద్యను అందిస్తున్న పందిరి నాగిరెడ్డి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో తేజ ఫార్మసీ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ప్రిన్సిపాల్ పి యాదగిరి రెడ్డి, యం యస్




జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు కవిత, సాహితి, సల్మా, వీరకుమారి, అంజుమ్, అఫ్రీన్, నిఖత్, మణి, సిబ్బంది ప్రవీణ, అరుణ, జి నాగేశ్వర రావు, బి నాగేశ్వరరావు, 4 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరు దశాబ్దాల వేడుక విజ్ఞాన దీపిక





మఠంపల్లి జనవరి 10 (ప్రజా జ్యోతి)

మఠంపల్లి మండల కేంద్రంలోని వీవీ ఉన్నత పాఠశాల మాంట్ ఫోర్ట్ బ్రదర్స్ నిర్వహణలో 60సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం పూర్వ విద్యార్థులు మారథన్(3కె రన్)నిర్వహించారు.చౌటపల్లి గ్రామం శ్రీలక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ నుంచి గ్రామంలోని వీవీ ఉన్నత పాఠశాల వరకు 1966 నుంచి 2026 వరకు ఇక్కడ విద్యను అభ్యసించిన నాటి విద్యార్థులు,దేశ,విదేశాల నుంచి వచ్చిన మహిళలు సహా విశ్రాంత ఉద్యోగులు,వ్యాపారవేత్తలు 6వందల మందికి పైగా ఈ మారథన్ లో పాల్గొన్నారు. పాఠశాల పేరుతో ఉన్న టీ షర్ట్ లు,టోపీలతో వరుస క్రమంలో సాగిన కాలి నడక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సభలో నిజాంబాద్ డివిజన్ అబ్కారీ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి,సీఐ చరమందరాజు,విశ్రాంత మండల నోడల్ అధికారి సీహెచ్ నరసింగరావు మాట్లాడారు విద్యా విలువలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే ఇలాంటి విద్యాలయాల్లో చదువుకోవడం పూర్వజన్మ సుకృతమని చెప్పారు.ప్రధానోపాధ్యాయులు బ్రదర్ వినోద్ రెడ్డి విద్యాలయ ప్రగతి, 60సంవత్సరాల వేడుకల్లో భాగంగా రానున్న డిసెంబర్ లో నిర్వహించే వజ్రోత్సవ వేడుకల విషయాలను వివరించారు. ఉప ప్రధానోపాధ్యాయుడు బ్రదర్ ప్రదీప్ కుమార్ విశ్రాంత,ప్రస్తుత ఉన్నత శ్రేణి అధికారులు పాల్గొన్నారు.






# ఘనంగా కత్తి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నాంపల్లి,జనవరి,10(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నందు శనివారం స్థానిక ఉపసర్పంచ్ పానగంటి వెంకటయ్య, న్యాయవాదులు కోరే కిషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, బాణ సంచులు కాలుస్తూ ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, సర్పంచులు పాల్గొని కత్తి రవీందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆలేరులో క్రీడలు ప్రారంభం..సిఐ యాలాద్రి



**ఆలేరు జనవరి 10( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు ఆలేరు సీఐ యాలాద్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యం మానసిక ఉల్లాసంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏ జాన్, యూత్ అధ్యక్షుడు సీసా సాయికుమార్, సభ్యులు మహేష్ ,వెంకటేష్, భాను ,వినయ్, కుమార్ ,శివ, భాస్కర్, సాయి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి వరం లాంటిది.

**మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి**

కోదాడ రూరల్, జనవరి 10:( ప్రజా జ్యోతి )మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఏడుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వచ్చినవి, 1) ఇంటి శేఖర్ తండ్రి సూరయ్య, 50,000/- 2) ఆత్మూరి నాగమణి భర్త వీరబాబు, 42,000/- 3) కొండా అభి శ్రీరామ్ తండ్రి కొండలు,14500/- 4) పోతురాజు యమున భర్త వెంకటేశ్వర్లు, 60,000/- 5) కొలిశెట్టి రమణ భర్త వెంకట నర్సయ్యా 34,000/- 6) పిడమర్తి రమాదేవి భర్త చిరంజీవి,20,000/- 7) నల్లని వీరమ్మ భర్త చెన్నయ్య 30,000/- వీరికి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చినవి, వీరందరికి కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేస్తారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు సహాయం అందచేస్తున్న ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతీ రెడ్డికి గణపవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరపున మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.




# వయసు అడ్డు కాదు సంకల్పమే ముఖ్యం

## 57 ఏళ్ల వయస్సు...18 రకాల పట్టాలు పొందిన ఇమ్మడి నగేష్

### సంస్థాన్ నారాయణపురం గ్రామ విద్యాభిమానిపై పలువురి ప్రశంసలు

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 10, (ప్రజాజ్యోతి) : 57 ఏళ్ల వయస్సు అయినా విద్యపై తగ్గని మోజు తో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి నగేష్ ఇప్పటికే 18 రకాల చదువులను పూర్తి చేసి పట్టాలను పొంది పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కుటుంబ భారం ఒకవైపు మోస్తూనే చదువుపై ఆసక్తిని మాత్రం కొనసాగిస్తూనే ఉన్నారు. పలు కాలేజీలలో ఇంగ్లీష్ ,హిందీ, సంస్కృత భాషల్లో అధ్యాపకుడిగా, పలు పాఠశాలలో కళాశాలలో యోగ సాధకుడిగా పనిచేశారు. పలు పత్రికలలో భాష అనువాదకుడిగా పనిచేస్తున్నారు. నేడు విద్యార్థులు యువకులు ఒక్క డిగ్రీ, పీజీకే పట్టాలకే పరిమితమవుతున్న నేటి తరుణంలో నిరంతరం విద్యా సాధన చేస్తూ తనకు నచ్చిన కోర్సులను పూర్తి చేస్తూ 52 ఏళ్లుగా నిరంతరం చదువుతూనే ఉండటం విశేషంగా చెప్పవచ్చు. పదవ తరగతి వరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఇమ్మడి నగేష్ మలక్పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. నారాయణగూడ భవన్స్ న్యూ సైన్స్ కళాశాలలో బీకాం ఈవినింగ్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ హిందీ, సంస్కృతం లో పీజీ పట్టాలను పొందారు. మల్లెపల్లి లోని ఐటిఐ లో హ్యాండ్ కంపోజింగ్ అండ్ ప్రూఫ్ రీడింగ్ పూర్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ శ్రామిక్ విద్యాపీఠ నుంచి స్క్రీన్ ప్రింటింగ్ డిప్లమా కోర్సును, సెట్విన్ సంస్థలో చేరి ఆర్ అండ్ ఏసీలో శిక్షణ కోసం పూర్తి చేశారు. భాష పై మక్కువతో హిందీ విద్వాన్ పట్టాను అందుకున్నారు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ హిందీ డైరెక్టర్ నుంచి డిప్లమా ఇన్ హిందీ పట్టా ఢిల్లీలోని రాష్ట్రీయ సంస్కృతి సంస్థ నుంచి సంస్కృతంలో ప్రవేశపట్ట ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సంస్కృతంలో సీనియర్ డిప్లమాను పూర్తి చేశారు. ఇఫ్లు సంస్థలో పీజీ డిప్లమా ఇన్ ట్రాన్స్లేషన్ స్టడీస్ కోర్సు, ఇనిస్ట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ సంస్థలో హిందీ పండిట్ శిక్షణ పూర్తి చేశారు. దీనితో జాతీయస్థాయి ట్రాన్స్లేషన్ మిషన్ లో సభ్యత్వం పొందారు. రామకృష్ణ మఠం సహకారంతో సొంత ఊర్లో గ్రామ శ్రీ ప్రాజెక్టులో భాగంగా గత మూడేళ్లుగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.



అలాగే వైద్యశాస్త్రంపై మక్కువతో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో ఔషధీ వృక్షశాస్త్రంలో పీజీ డిప్లమా కోర్సులు పూర్తిచేసి పట్టా అందుకున్నారు. అందరూ భయపడి బ్రతుకు దేవుడా అని అనుకుంటున్న సమయంలోనూ తన నిరంతర సాధనను వదిలిపెట్టలేదు. కరోనా సమయంలోను నోయిడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ నుంచి హెూమియో డిస్పెన్సరీలో సర్టిఫికెట్ కోర్సులు పూర్తి చేశారు. 57 ఏళ్ల వయసులోనూ ఇటీవల కాకతీయ యూనివర్సిటీ నుంచి డిప్లమా యోగా కోర్సు పూర్తి చేసి పట్టాను పొందారు. గతంలో బండ్లగూడ జాగీర్, హిందూపూర్ లోని ప్రైవేటు పాఠశాలలో యోగా శిక్షకుడిగా, హిందీ పండితునిగా, ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాలలో హిందీ లెక్చరర్ గా, చౌటుప్పల్ లోని ప్రైవేట్ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేశారు. వివిధ దినపత్రికలలో నీ ప్రకటనల విభాగంలో అనువాదకుడిగా ఉద్యోగాలు చేశారు. ప్రస్తుతం ఓ జాతీయ తెలుగు దినపత్రిక లోను కొన్నేళ్లుగా అనువాదకుడిగా ఉద్యోగం చేస్తున్నారు. 57 ఏళ్ల వయసులోనూ అనేక రకాల విద్య కోర్సులను పూర్తి చేసి 18 రకాల పట్టాలను పొందిన తనకు చదువుపై ఇంకా ఆసక్తి తగ్గలేదని ఇమ్మడి నగేష్ వివరిస్తున్నారు. అతని పట్టుదలను, పొందిన పట్టాలను చూసి సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు ఇమ్మడి నగేష్ ను అభినందిస్తున్నారు.

# భూ ఆధార్ పథకానికి రైతులు నమోదు చేసుకోవాలి

**నూతనకల్..జనవరి 10 ప్రజా జ్యోతి :**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ ఆధార్ పథకం వివిధ పథకాల లబ్ధి పొందేందుకు వ్యవసాయ భూమి పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు తమ భూముల వివరాలను అంతర్జాలంలో నమోదును చేసుకోవాలని మండల ఎక్స్ టెన్షన్ అధికారి ఋషిగంపల జానయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూమి పట్టాదారు పాసుపుస్తకం కలిగినరైతులు సమీపంలోని మీసేవ కేంద్రాలలో ఈనెల 16 లోగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటిపి కోసం ఆధార్ కార్డు కు లింకు ఉన్న సెల్ ఫోన్ తీసుకెళ్లాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్లో సత్తా చాటిన నిడమనూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు...

నిడమానూరు ,జనవరి 10(ప్రజాజ్యోతి): జనవరి 7, 8, 9వ తేదీల్లో కామారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో ఆదర్శ పాఠశాల నిడమానూరుకు చెందిన ఈ.పవన్ కుమార్ జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి ,కె .వెంకట్ సీనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతులు సాధించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి చేతులమీదుగా బహుమతి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని నల్గొండ జిల్లా డీఈవో బిక్షపతి,జిల్లా డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ లక్ష్మీపతి ,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బి. నిర్మల, సైన్స్ ఉపాధ్యాయులు సైదులు, వెంకటేశ్వర్లు, నరేష్ కుమార్, సంధ్య ,చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

